నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,7 జూన్ 2024

అబ్బయ్య చౌదరి గెలవలేదని ఆత్మ హత్య చేసుకున్న వ్యక్తికి నివాళులు

దెందులూరు,మేజర్‌న్యూస్: దెందులూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్య చౌదరి గెలవలేదని తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న దెందులూరు మండలం రామారావుగూడెం గ్రామానికి చెందిన సూరవరపుసాయి భౌతికకాయానికి దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చిన మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి.అనంతరం అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ, వైయస్ఆర్సీపీ శ్రేణులేవరూ అధైర్యపడ వద్దని, క్షణికావేశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని, ఎంతో ప్రేమగా పెంచి, ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లితండ్రులు, కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఎటువంటి సమస్య వచ్చినా ముందు తనను వెంటనే సంప్రదించాలని, అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.

ఉమ్మడి ప.గో.జిల్లాలో
ఇద్దరు ఎంపీలతో సహా 7గురు ఎమ్మెల్యేలు కొత్తవారే

ఏలూరు,సూర్యబ్యూరో:ఇటీవలజరిగిన ఎన్నికల్లో ఏలూరు,నరసాపురం పార్లమెంటరీ స్థానాల పరిధిలో ఎన్డీఏ కూటమికి ఎదురు లేకుండా పోయింది.విజేతలు కొత్త,పాత కలయికగా ఉంది. వైయస్సార్సీపి ఒక్కస్థానంలో కూడా విజయం సాధించలేకపోయిన విషయం విధితమే.అయితే రెండు పార్లమెంటరీ స్థానాల్లో 14 మంది శాసనసభ్యులు ఎన్నిక కాగా అందులో ఏడుగురు శాసనసభ్యులు మొదటిసారిగా ఎన్నికైన వారే కావడం గమనార్హం.

ఎంపీలు ఇద్దరు కూడా కొత్తవారే. మొదటిసారి ఎన్నికైన వారే.ఏలూరు ఎంపీగా టిడిపికి చెందిన పుట్టా మహేష్ యాదవ్, నరసాపురం ఎంపీగా బిజెపికి చెందిన భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మొదటిసారిగా ఎన్నికయ్యారు.అదేవిధంగాశాసనసభ్యుల విషయం పరిశీలిస్తే ఏలూరు పార్లమెంటరీ పరిధిలో ఏలూరు నుండి బడేటి వెంకట్రామయ్య (చంటి), చింతలపూడి నుండి సొంగ రోషన్ కుమార్, పోలవరం నుండి చిర్రి బాలరాజు, ఉంగుటూరు నుండి పత్సమట్ల ధర్మరాజు ఎన్నికయ్యారు.అదేవిధంగానరసాపురంపార్లమెంటు స్థానంలో ఇంతవరకు ఎంపీగా ఉన్న కనుమూరి రఘురామకృష్ణంరాజు ఉండి శాసనసభ్యునిగా తొలిసారి అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. అదేవిధంగా నరసాపురం నుండి బొమ్మిడి నాయకర్, తాడేపల్లిగూడెం నుండి బొలిశెట్టి శ్రీనివాస్ మొదటిసారి ఎన్నికయ్యారు. అయితే రాజకీయాల్లో అనుభవంఉన్న వారే.కానీచట్టసభలో మొదటిసారి అడుగుపెడుతున్నారు. చింతమనేనిప్రభాకర్,కామినేని శ్రీనివాస్,కొలుసు పార్థసారథి, పులపర్తి రామాంజనేయులు,డాక్టర్ నిమ్మలరామానాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ గతంలో ఎన్నికైన వారే.మళ్లీ ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు.ఈవిధంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పాత,కొత్త ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు.

తాడేపల్లిగూడెంను మోడల్‌గా తీర్చిదిద్దుతా
నియోజకవర్గ అభివృద్ధి నాబాధ్యత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:కనివిని ఎరుగని మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల సంక్షేమం,అభివృద్ధి తనబాధ్యతనిజనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద గురువారం కూటమి నాయకులతోఆయనవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల తీర్పు దేశ చరిత్రలోనే నిలిచిపోయే ఒక అధ్యాయం అని ఒక కులం ఒక మతం ఒక ప్రాంతం అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో రాక్షస పాలనకు చరమగీతం పాడారన్నారు. తాము ఎన్నికల ప్రచారం చేస్తుంటే వైసీపీ మూకలు కులాల మధ్య చిచ్చుపెట్టి ప్రచారానికి అడ్డు తగిలే ప్రయత్నాలు చేశారన్నారు. కానీ ప్రజలంతా రాష్ట్రంలో రామరాజ్యం కావాలని కోరుకున్నారన్నారు. వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని మరిచే విధంగా పాలన అందిస్తామని పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా నా మిత్రుడు బొలిశెట్టి శ్రీనివాస్‌కు భారీ మెజార్టీ అందించిన అందరికీ రుణపడి ఉంటామన్నారు. అన్ని ప్రాంతాలు మూకుమ్మడిగా కలిసి భారీ మెజార్టీ అందించాలని ఎస్సీ ప్రాంతం బిసి ప్రాంతం ఓసీ ప్రాంతం అని తేడా లేకుండా అన్నిచోట్ల వైసీపీని తిరస్కరించారన్నారు. రాబోయే రోజుల్లో అందరిని మెప్పించే విధంగా పాలన ఉంటుందన్నారు. పాత్రికేయులందరికీ అండగా ఉంటామనిహామీ ఇచ్చారు.

బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీమెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీకృతజ్ఞతలు తెలియజేశారు .కేంద్రంనుంచి రాష్ట్రానికి రావలసినఅన్నినిధులు తీసుకొచ్చే విధంగా నరసాపురం ఎంపీ శ్రీనివాస్ వర్మద్వారా సాధిస్తామన్నారు. రానున్న రోజుల్లో ప్రజలుకోరుకున్నపాలన అందిస్తామన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతోఉన్నారనిఅందరికీమంచిరోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌కు గౌడ సంఘం నేతల అభినందనలు

కైకలూరు,మేజర్‌న్యూస్: పెడన ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన కాగిత కృష్ణ ప్రసాద్‌కి కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ నేతలు అభినందనలు తెలిపారు. పెడన పట్నంలోని ఆయన నివాసానికి వెళ్లి పూలమాలతో దుశ్శాలువాలతో కృష్ణప్రసాద్‌నుఘనంగా సత్కరించారు. అభినందించిన వారిలో కైకలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు బొర్రా చలమయ్య, కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, ముదినేపల్లి మండల అధ్యక్షులు పరసా కనకారావు, మండవల్లి అధ్యక్షులు బొర్రా సత్యనారాయణ, తదితర సంఘ నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింతమనేనితో నూతన ఎమ్మెల్యే రోషన్ కుమార్ భేటీ

పెదవేగి,మేజర్‌న్యూస్: పెదవేగి మండలంఉగ్గిరాల కార్యాలయంలో గురువారం సాయంత్రం ఇద్దరు ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.ఈ సందర్భంగా పార్టీ అఖండవిజయం గురించి, కార్యకర్త ల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహం గురించి మాట్లాడుకున్నట్టు సమాచారం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పదం వైపు నడుస్తుందని ఇద్దరు ఎమ్మెల్యేలు చర్చించుకున్నట్టు తెలుస్తోంది.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య
వేములపల్లి గ్రామంలో దారుణ హత్య ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం చివరకు కటకటాలపాలు

లింగపాలెం,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా లోని లింగపాలెం మండలం వేముల పల్లి గ్రామంలో దారుణం జరిగింది. అక్రమ సంబంధాలు మానవ సంబంధాలను చెరిపేస్తున్నాయి. వారి సంతానం రోడ్డున పడతారని, జైలు జీవితం తప్పదని తెలుసుకోలేక అనాలోచితంగా, ఆవేశంగా, అనవసరంగా బంధాలను చిదిమేస్తున్నారు. ఈ క్రమంలో లింగపాలెం మండలంలో ఈ ఘటన గురువారం వెలుగు చూసింది. ఈ ఘటన జరగడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.హతుడు చట్టుమాల ఆశీర్వాదం జెసిబి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.అతని భార్య సుమలత అదే గ్రామంలో మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది.ఈనెల 3వ తేది రాత్రి భర్త గాఢనిద్రలో ఉండగా ఆమె ప్రియుడుతో కలిసి మెడకు తాడుతో బిగించిఅతిదారుణంగాహత్యచేసింది.

అనుమానం రాకుండా నిద్ర మాత్రలు మింగించి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. చివరకు ఆనోటఈనోటఅసలు విషయం వెలుగు చూసింది.సుమలత,ఆమెప్రియుడి ఫోన్ సంభాషణ ద్వారానిజంబయట పడినట్లు సమాచారం.దీనితోమృతదేహాన్నివెలికి తీసి-రీ పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు.భార్య సుమలతను అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్ కు తరలించారు. ధర్మాజీగూడెం పోలీసులు కేసు విచారణ జరుపుతున్నారు.

కత్తులతో దాడులు..ఇరువురికి గాయాలు

- సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ మేరీ ప్రశాంతి..
హత్యాయత్నాన్ని అడ్డుకున్న హెూంగార్డుకు ప్రశంసలు

నూజివీడు,మేజర్‌న్యూస్: రాజకీయ నాయకులు సవాళ్లు.. ప్రతి సవాళు విసురుకున్నప్పటికీ నూజివీడు నియోజకవర్గ ఎంతో ప్రశాంత వాతావరణంలో ఉంటుంది.కత్తులతో దాడులు చేసుకునే సాంప్రదాయం ఏలూరు జిల్లాలోని నూజివీడులో లేదనే చెప్పాలి. ఈ క్రమంలో స్థానిక పెద్ద గాంధీ బొమ్మసెంటర్లో గురువారం ఉదయం ఇరువురు యువకులు కత్తులతో బహిరంగంగా విచక్షణ రహితంగా దాడులు చేసుకున్నారు. దీంతో ఏం జరుగుతుందోనని ఆ ప్రాంత ప్రజలు భయపడిపోయారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నూజివీడు పట్టణం గాంధీనగర్‌కు చెందిన నూకల సాయికుమార్, మూడు సుధీర్ కుమార్ లు నూజివీడు పురపాలక సంఘంలో పనిచేస్తుంటారు. డ్యూటీ నిమిత్తం మున్సిపల్ ఆఫీస్ కి వెళుతుండగా శ్రీనివాస్ సెంటర్ దగ్గరకు వచ్చేసరికి అక్కడ చికెన్ షాప్‌ని నడుపుతున్న పురపాలక సంఘం కౌన్సిలర్ నడకుదురు గిరీష్ కుమార్‌పాత కక్షలు మనసు లో పెట్టుకొని పై వారిని వెంబడించి పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ కు వచ్చేసరికి వారిని అపి ఎందుకు నా వైపు సీరియస్‌గా చూసావు అని వారితో గొడవ పెట్టుకున్నాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో నూకల సాయి కుమార్ పై విచక్షణ అహితంగా దాడిచేశాడు. అంతట నూకల సాయికిరణ్ కుమార్ తమ్ముడు నూకల సాయి అరుణ్ కుమార్, అతని స్నేహితుడు సుధీర్ అక్కడకి వచ్చి మరొక కత్తితో సదరు గిరీష్‌పై దాడిచేశారు. పాత కక్షలు నేపథ్యంలో ఒకరినొకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. అక్కడే ట్రాఫిక్ విదులు నిర్వర్తిస్తున్న - 32, పల్లి చంద్రశేఖర్ ఆ సంఘటను చూసి సకాలంలో స్పందించి సంఘటన స్థలనికి వెళ్ళి పెనుగులాడుతున్న వారిని చెదరగొట్టాడు. వారి చేతిలో ఉన్న కత్తి ని లాక్కుని ప్రాణాపాయం నుండి కాపాడాడు.ఒక్కడే చుట్టూ పక్కల ఉన్న జనాలు ఎవరు వచ్చి సహాయం చేయకపోయినా 52 సంవత్సరాల వయసు లో కూడా ధైర్యంగా కత్తిని తన చేతిలోకి తీసుకొని ఒక ప్రాణం పోకుండా కాపాడాడు. కత్తుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఇరువురిని ప్రథమ చికిత్స కోసం నూజివీడు ఏరియా వైద్యశాలకు తరలించి అనంతరం మెరుగైన చికిత్సకోసం విజయవాడ తరలించారు. ఈసంఘటన సమాచారంతో హుటాహుటిన ఆప్రాంతాన్ని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పరిశీలించారు.దాడికి సంబంధించి ఇరువురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.అనంతరం ధైర్యంగా కత్తి లాక్కొని ఒకరి ప్రాణాలు కాపాడిన హెూం గార్డ్ పల్లి చంద్రశేఖర్ ను ఎస్పీడి.మేరీ ప్రశాంతి అభినందించారు.

చట్టబద్ధమైన దత్తతతోనే బిడ్డలకు హక్కులు

ఏలూరు, మేజర్‌న్యూస్ :చట్టబద్ధమైన దత్తత తీసుకోవటం ద్వారానే సహజంగా పుట్టిన బిడ్డలకు సంక్రమించే అన్ని చట్టబద్ధమైన హక్కులు సంక్రమిస్తాయని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో గురువారం మహిళాశిశుసంక్షేమశాఖఅధికారుల సమక్షంలో 11 నెలలు, 4 నెలల పాపలను కర్ణాటక రాష్ట్రానికి చెందిన తల్లి దండ్రులకు, తమిళనాడుకు చెందిన తల్లితండ్రులకు ఇద్దరు పిల్లలను దత్తత అందించి ఫైనల్ అడాప్షన్ ఆర్డర్‌ను జిల్లా కలెక్టరు శ్రీ వె.ప్రసన్న వెంకటేష్ సదరు తల్లితండ్రులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కారింగ్స్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రాధాన్యత క్రమంలో తమ వంతు వచ్చినప్పుడు కోరిన పిల్లలను దత్తత తీసుకోవచ్చుని, ఏఒక్కరూ కూడా అక్రమ మార్గములో దత్తత కొరకు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన తల్లిదండ్రులు తమ పాప పేరును ప్రవల్లిక నుండి ప్రన్ని గా పెరుమార్చుకున్నారు. తమిళనాడుకు చెందిన తల్లితండ్రులు 4 నెలల పాపకి తలిర్ ఆదిర గా పేరు మార్చుకున్నారు. దత్తత ద్వారా పిల్లలను తీసుకోవాలనుకోరేవారు 'కారా''విధానంలోదరఖాస్తు చేసుకోవాలన్నారు. దత్తత తీసుకున్న పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా కృషిచేయాలని తల్లితండ్రులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి శ్రీమతి. కే పద్మావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సీహెచ్ సూర్య చక్ర వేణి, డిసిపియు సిబ్బంది జాహ్నవి, రాజేష్ రాజ్ కుమార్ మరియు శిశుగృహ సోషల్ వర్కర్ వెంకట రత్నమ్మ పాల్గొన్నారు

చంద్రబాబుతో రాష్ట్రానికి మహర్దశ

- నియంత పోకడల వల్లే ప్రతిపక్షం కూడా దక్కలేదు
- టిడిపి నేత కాపా శ్రీనివాసరావు

నూజివీడు,మేజర్‌న్యూస్: నాలుగో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందని, రాష్ట్రానికి ఒక మహర్దశ వస్తుందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలవడంతో పాటు వైసిపికి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకపోవడం పట్ల మాజీ ఏఎంసీ చైర్మన్, నూజివీడు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు కాపా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ భవన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలు, అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కూటమి అభ్యర్థులనుబ్రహ్మాండమైనమెజార్టీతో గెలిపించారన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.రాజధానిగా అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. టిడిపి అభ్యర్థి పార్థసారథి గెలుపుకు సహకారం అందించిన నూజివీడు నియోజకవర్గ ప్రజలకు, ఉమ్మడి అభ్యర్థుల విజయానికి తోడ్పాటునందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు పాలనలోరాష్ట్రంసుభిక్షంగాఉంటుందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కినేని చందు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపిక కోసం పర్యటించనున్న కేంద్ర బృందం
సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రైమ్ మినిష్టర్స్ అవార్డ్ ఫర్ ఎక్స్ లెన్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్-2023 సంబంధించి అవార్డుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈనెలలోజిల్లాలోక్షేత్రస్థాయిలో పర్యటించనున్న కేంద్ర బృందానికి సమగ్ర సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో శ్రేష్టత కోసం ప్రధాన మంత్రి అవార్డులు 2023 ఎంపికలోభాగంగా జిల్లాలో పర్యటించనున్న కేంద్ర బృందం పర్యటనపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అధికారుల నుంచి, సంబంధిత వ్యక్తిగత లబ్దిదారుల ద్వారా సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో సంబంధిత పథకాలకు సంబంధించి సమగ్ర వివరాలను, విజయగాథలను, ఫొటోలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి అవార్డుల ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పథకాల పంపిణీలో అత్యుత్తమ ఫలితాలు సాధించడమేనన్నారు. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన, హర్ గర్ జల్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, ప్రధాన మంత్రి ఉజ్వలయోజన, పిఎం స్వానిధి, ప్రధానమంత్రిమాతృవందనయోజన,పిఎం విశ్వకర్మ యోజన, పిఎంముద్రయోజన, ప్రధానమంత్రి పోషణయోజన, తదితరపథకాలద్వారా క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు కలిగిన ప్రయోజనాలను,ఉత్తమఅభ్యాసాలను కేంద్ర బృందం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో వారికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారికి అందజేశారు.ఆయాపథకాలకు సంబంధించి లబ్దిదారులకు కలిగిన ప్రయోజనాలను స్పష్టతతో కూడిన విధంగా వివరించాలన్నారు. కేంద్ర బృందం పర్యటన సమయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారితో కలిసి వెళ్లాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి కె.రవికుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇ ఎన్ వివి సత్యనారాయణ,డియంహెచ్ఓ డా.శర్మిష్ట,డిఇఓ అబ్రహాం, ఎల్ డిఎం నీలాద్రి, ఐసిడిఎస్ పిడి పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం ఆదిశేషు, డిఎస్ఓ ఆర్ ఎస్ఎస్ రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు

నర్సాపురం,మేజర్న్యూస్:ఉమ్మడిఅభ్యర్థిగాపోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన బొమ్మిడి నాయకర్‌కు గురువారం పలువురు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు జనసేన పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మేకల సతీష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులుఅభినందనలు తెలియజేశారు.

వారిలో మునుకోటి వెంకటేశ్వరరావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, గునిశెట్టి శ్రీను,మెరుగు మొవ్వలు దిలీప్,మారంపూడిరాము, కొప్పర్తి వెంకట్,కోళ్లలక్ష్మీ నారాయణ,నడికుడి పెద్దిరాజు ,చిట్టినిడి. బాలవెంకటేశులు, వింజమూరి సురేష్,కంచర్ల నాగేశ్వర రావు.ఇలకుర్తిసూర్యప్రకాష్ .ప్రతాప్.రవికిరణ్.లోకేష్.ఆది నారాయణ.లక్ష్మీనారాయణ .రమేష్. రామకృష్ణ.భరత్.గంటయ్య తదితరులు ఉన్నారు.

నీటి సాంద్రతను పరిశీలించిన కమిషనర్

నర్సాపురం,మేజర్న్యూస్: స్థానిక ఒకటో వార్డులో గల తాగునీటి చెరువులో నీటి సాంద్రతను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. కాలువలకు నీటి విడుదల చేసిన నేపథ్యంలో చెరువులోని నీరు పట్టణ ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ని రోజులు సరిపోతుంది అనే విషయాన్నినిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సుమారు వారం రోజులు పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేయవచ్చని కమిషనర్ కు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటంతో పాటు పైపులైన్లు, ఇతర అవసరమైనపనుముట్లను శుభ్రం చేయవలసిందిగా ఆయన ఆదేశించారు. కమిషనర్ తో పాటు మున్సిపల్ ఢిఈ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టణ ప్రముఖుడు తోట తాతాజీ మృతి

పలువురు నివాళి

నరసాపురం, మేజర్ న్యూస్: పట్టణ ప్రముఖుడు మాజీ కౌన్సిలర్ తోట తాతాజీ అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సేవలు పొందుతున్నారు. సుదీర్ఘకాలం పాటు తెలుగుదేశం పార్టీలో క్రియాశీల సభ్యుడిగా, నాయకుడిగా కొనసాగారు. అనంతరం వైసీపీలో చేరి ఆ పార్టీకి సేవలు అందించారు. తాతాజీ మృతి పట్ల మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్, బండారు మాధవ నాయుడు, మాజీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సంతాపం తెలిపారు.

పాలకొల్లు చరిత్రలో అద్దేపల్లి చిరస్మరణీయులు



- ఎమ్మెల్యే నిమ్మలరక్తదాన శిబిరం.

ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవం

పాలకొల్లు,మేజర్న్యూస్: చరిత్రలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పేరు స్థిరస్థాయిగా నిలిచిపోతుందని పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు .పాలకొల్లులో శ్రీ అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంలో గురువారంసాయంత్రంధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల జరిగే అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకల సభలో ఆయన మాట్లాడారు. ముందుగా అద్దేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కోసి అందరికి పంచారు సేవా కార్యక్రమంలో భాగంగా 95 వ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్త దానం చేశారు. పాలకొల్లు గద్దర్ అంబటి రాజు ఆలపించిన పాటలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అద్దేపల్లి దాతృత్వం గురించి ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లులో ఆనాడు ఇంటర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రైస్ మిల్లును సైతం అమ్మి అవసరమైన స్థలం సమకూర్చిన విద్య దాతగా అభివర్ణించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో మున్సిపల్ చైర్మన్గా అద్దేపల్లి క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా మున్సిపల్ తీర్మానం చేసినందున ఆయన కౌన్సిల్ ను బ్రిటిష్ పాలకులు రద్దు చేసినా ఎదురు నిలబడిన పోరాటయోధుడని ఎమ్మెల్యే నిమ్మల అభివర్ణించారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు పర్యటనకు వచ్చిన గాంధీజీ వంటి ఎందరో నాయకులకు బాసటగా నిలిచారన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. అటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలిఅద్దేపల్లిగురించి భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతి ఉత్సవాలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు జరుపుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యవర్గానికిచెందినప్రముఖులుకారుమూరి శ్రీరాములు,బోగవిల్లినాగభూషణం,చక్కాసుభాష్,మునగాల పురుషోత్తం,మామిడి మూర్తి, మాటూరి వాసుదేవ గుప్తా, కర్పూరం వెంకటేశ్వరరావులను ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించారు.సభలో చాంబర్ అధ్యక్షులు కారుమూరి వెంకట నరసింహారావు, అద్దేపల్లి మనవడు మోహన్ దాస్, రేపాక ప్రవీణ్ భాను, మద్దుల కిరణ్ గుప్తా,బుద్దా బాబు, జీవి, పెచ్చేటి బాబు,గాది వెంకన్న, దీప్తి అప్పారావు,జక్కంపూడి కుమార్, అరిమిల్లి చిన్ని,మేడిశెట్టి కేశవ,బోసం మునుసుబు, పొట్నూరి శ్రీనివాస్, వట్టం గణేష్, జగ్గు రోతు రాంబాబు, బిరుదుకోట శేఖర్, ఇంటి శ్రీరాములు, జెపి,మామిడిశెట్టి పెద్దిరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,కోడి విజయభాస్కర్, మహమ్మద్ జానీ, పాలవలస తులసిరావు, పీతల శ్రీను,ముచ్చర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన విజయోత్సవ సంబరాలు

కలిదిండి,మేజర్న్యూస్: కలిడింది మండలం కోరుకొల్లు గ్రామంలో జనసేన పార్టీ అఖండ విజయం సాదించిన సందర్భంగా కేక్ కట్ చేసి విజయోత్స సంబరాలలు జరుపుకున్నారు. జనసేన పార్టీ కోసం గతంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేసిన సంగతే విదితమే ఈ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి సునామి సృష్టించిన నేపథ్యంలో రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం వచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోసం కష్టపడిన జనసేన పార్టీ నాయకులు కలిడింది మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకన్న బాబు, ,కైకలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, మండవల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు బోయన ప్రశాంతి రాజేష్ , వీరంకి వెంకటేశ్వరరావు, బట్టు లీల కనకదుర్గ మహేష్,జనసేన నాయకులమైగాపుల రామాంజనేయులు, కోరుకొల్లు జనసైనికులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రకు మూడు కొత్త కోర్సులు

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్: మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ టెక్నాలజీ అటనామస్ కళాశాలకు బిబిఏ,బి ఎంఎస్,బిసిఎకోర్సులకు అనుమతి లభించినట్లు కళాశాల చైర్మన్ కెవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి లు తెలిపారు. ఈ ఏడాది నుండి కళాశాలలో ఈ కోర్సులు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

సెల్ ఫోన్ వాడకం తగ్గించాలి ..పొన్నాడ పద్మావతి

నరసాపురం, మేజర్న్యూస్ : సెల్ ఫోన్ అధికంగా వాడటం వల్ల అనేక అనారోగ్యం సమస్యలు వస్తాయని రిటైర్డ్ హెచ్ఎం పొన్నాడ పద్మావతి అన్నారు.ప్రథమ శ్రేణిశాఖగ్రంథాలయము నందు జరుగుచున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు 23వ రోజు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు.సో మరితనమును ఎలా పోగొట్టాలి అనేఅంశంమీదపిల్లలుఉద్దేశించి మాట్లాడారు. అక్షరాన్ని నమ్ముకున్న వాడికి , ఆత్మవిశ్వాసం అలవర్చుకున్న వారికి అపజయం లేదు. ఆడపిల్లలుకు గుడ్టచ్ బాడ్టచ్ గురించి తమ్మును తాము ఎలా కాపాడుకోవాలో ఆడపిల్లలకు వివరించారు. క్రాఫ్ట్ క్లాస్ క్యారమ్స్, చేస్ గేమ్స్ జరిగాయి .కథలు ,స్పీచ్ లు, పాటలు ,గేయాలు కరాటే తదితర అంశాలు శుక్రవారంజరిగే ముగింపు సభలో ప్రజెంట్ చేయడానికి ప్రాక్టీస్ చేసారు. అనంతరం సమ్మర్ క్యాంపు పిల్లలతో"చదవడం మాకిష్టంనినాదాలతో గ్రంథాలయ ప్రచారర్యాలీ జరిగింది. మే నెల 15 వ తేదీ నుండి జరుగుతున్న ఈ వేసవి శిక్షణా తరగతులు శుక్రవారంఅల్లూరి సాంస్కృతి కేంద్రంలో జరిగేముగింపుసభకుపిల్లలందరు తల్లిదండ్రులు రిసోర్స్ పర్సన్స్ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జే ఎస్ ఎల్ కుమారి కోరారు.ఈ కార్యక్రమంలో పండా త్రినాథ్ , రెడ్డప్ప ధవేజీ ,శాస్త్రవేత్త సుబ్బారావు ,సుధీర్ మోహన్, సూర్యం బాబు జీవన్ కుమార్ టి కృష్ణ,శశిధర్ రాజు, సూర్యనారాయణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు కలిసిన నీరు తాగి సైనికుడు మృతి

పెదవేగి,మేజర్న్యూస్:పురుగు మందుకలిసిన నీరుతాగి ఓ సైనికుడు మృతిచెందాడు. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం కూచినపూడికి చెందిన ఈతకోట హేమంత్ కుమార్ ఢిల్లీలో సైన్యంలో నాయక్గా పనిచేసున్నాడు. అతను గతనెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందుదిల్లీనుంచిస్వగ్రామం కూచింపూడి వచ్చారు.బుధవారంనాడు పొలానికి పురుగుమందు పిచికారీ చేయించారు. ఆ సమయంలో దాహం కావడంతో సీసాలో నీరు తాగేశాడు. అయితే పెద్ద డబ్బాలో ఉన్న పురుగుమం దును సీసాలో పట్టుకుని పొలంలో పిచికారీ చేశారు.ఆతరువాత సీసాలో మోటారు నీరు పట్టి ఉంచారు.
ఈ విషయం తెలియని హేమంతకుమార్ సీసాలోఉన్ననీటిని తాగేశాడు. కొద్దిసేపటికి అస్వస్థతకు గురికావడం. ఆపై అపస్మారక స్థితికి చేరుకోవడంతో బుధవారం సాయంత్రం అతనికి ఏలూరులోని ఓప్రైవేట్ఆస్పత్రిలోచేర్చారు.అక్కడ చికిత్స పొందుతున్నహేమంత్ కుమార్(35) గురువారం మద్యాహ్నం మృతిచెందారు. దీనిపై మృతుని తండ్రి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మృతుడు హేమంత కుమార్కు భార్య వాణి, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

పాలకోడేరు మండలంలోనే రఘురామకృష్ణం రాజుకు ఆధిక్యత

పాలకోడెరు,మేజర్న్యూస్: ఉండి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు తన సమీప ప్రత్యర్థి , వైసీపీ అభ్యర్థి పివిఎల్ నరసింహారాజుపై 56, 016 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండగా పాలకోడేరు మండలంలోనే మిగిలిన మూడు మండలాల కన్నా ఎక్కువ మెజార్టీ లభించింది. అన్ని మండలాల్లోనూ వైసీపీ కన్నా టిడిపికే మెజార్టీ వచ్చింది. పాలకోడేరు మండలంలో 15, 991, ఆకివీడు మండలంలో 15 ,298 , కాళ్ల మండలంలో 12 844, ఉండి మండలంలో 11 ,527 ఓట్లు టిడిపి మెజార్టీ కైవసం చేసుకుంది .పోస్టల్ బ్యాలెట్ లో కూడా 356 ఓట్లు టిడిపికే మెజార్టీ లభించింది .పాలకోడేరు మండలంలో గ్రామాల వారీ టిడిపికి వచ్చిన మెజార్టీ వివరాలు...గరగపర్రు 984 ,మైప 161, కోరుకొల్లు 612, మోగల్లు 178 ,పాలకోడేరు 1442, గొల్లలకోడేరు 1891 ,వేంద్ర అగ్రహారం 266, వెంద్ర 978, కొండేపూడి 423 ,గొరగనమూడి165, విస్సాకోడేరు 2422 ,కుముదవల్లి 605 ,పెన్నాడ 1743, శృంగవృక్షం 2511 ఓట్లు మెజార్టీ లభించింది .అన్ని గ్రామాల్లోనూ వైసీపీ కన్నా తెలుగుదేశం పార్టీకే మెజార్టీ లభించడం గమనార్హం.పాలకోడేరు మండలంలో అందరికన్నా ముందుగా వైసిపి తన అభ్యర్థిని ప్రకటించింది కాగా తెలుగుదేశం పార్టీ తొలుత మంతెన రామరాజును అభ్యర్థిగా ప్రకటించింది చివరి నిమిషంలో ఆయన స్థానంలో త్రిబుల్ ఆర్ ను మార్చినప్పటికీ తెలుగుదేశం పార్టీకే వారసత్వంగా వస్తున్న మెజార్టీ దక్కింది.

రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలి

అంతర్జాతీయ శిల్పి దేవికా రాణి ఉడయార్

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో విజయ దుందుభి మోగించిన కూటమి సారధులైన నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందరేశ్వరికి అంతర్జాతీయ తొలి తెలుగు మహిళా శిల్పి, శిల్పకళా రత్న .డి దేవికారాని ఉడయ్యార్ గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ సుభిక్షమైన పాలన అందించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆమె కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన మాజీమంత్రి, ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణకు, నరసాపురం పార్లమెంటు అభ్యర్థి శ్రీనివాస్ వర్మ కు, ఉండి నియోజకవర్గ అభ్యర్థి రఘురామకృష్ణం రాజుకు .హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు నిలుపుదల

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడి

ఏలూరు, మేజర్న్యూస్ : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.
2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16వ తేదీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉందన్నారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతోరాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేయడం జరిగిందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఈమేరకుజిల్లాలోఎన్నికలప్రవర్తన నియమావళి అమలును గురువారం సాయంత్రం నుండి నిలుపుదల చేసినట్లు జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.

భూతాపంతో పర్యావరణానికి ముప్పు : ఎంఈఓ గుమ్మళ్ల

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానిక జి.వి.ఎస్.వి. ఆర్.ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొల్లు మండల విద్యాశాఖఅధికారిగుమ్మళ్ళ వీరాస్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణంపై ప్రభావం చూపుతున్న పారిశ్రామిక కాలుష్య వ్యర్థాలను నియంత్రించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. ప్రజలు మొక్కలను పెంచడం ఒక వ్యాపకంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ భూమి ఉమ్మడి ఆస్తి. దీన్ని అందరూ కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా మొక్కల సంరక్షణకు అవసరమైన ఐరన్ మెస్ ను ఏర్పాటు చేసేందుకు, పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్, దాత, మారెళ్ళ మాణిక్యాలరావు రూ.6వేలను ప్రధానోపాధ్యాయులు భవాని ప్రసాద్ కు వితరణగా అందజేశారు. రాయపూడి ఈ మొత్తాన్ని స్కూలుకు బహుకరించారు. ఈకార్యక్రమంలో నిమ్మలనాగేశ్వరరావు. మారెళ్ల శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు

చిరస్మరణీయుడు డాక్టర్ బొడ్డు విక్టర్ బాబు

మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి మురళి శ్రీనివాసరెడ్డి

పెనుమంట్ర, మేజర్న్యూస్ : దళిత ఉద్యోగుల సంఘము మాజీ జిల్లా అధ్యక్షుడు, బిఎస్ఎన్ఎల్, వి ఆర్ ఎస్, జూనియర్ ఇంజనీర్ ప్రముఖ సమాజ సేవకుడు, గురువర్యులు డా.బొడ్డు విక్టర్ బాబు అనారోగ్యంతో ఆయన స్వగృహంనందు మృతి చెందారు సమాజ సేవకులు మురళి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విక్టర్ బాబు ఈ సమాజానికి ఎనలేని సేవలు చేసారని ప్రజల చేత ఎన్నో మన్నలను పొందారని అలాంటి దార్శనికుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని సహాయం పొందిన వారి హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని సేవల్లో విక్టర్ బాబుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి మాప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో విక్టర్ బాబు పార్థివదేహానికి డా.సాకరాజు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, మదర్థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నక్కా నరేష్కుమార్.బండిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో చదరంగం పోటీలు

పాలకోడెరు, మేజర్ న్యూస్:పాలకోడేరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం నాడు చదరంగంలో ఫైనల్పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు విజేత లకు మండల విద్యా శాఖాధికారి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం, సర్టిఫికెట్ల ప్రధానం జరుగుతుందని గ్రంథ పాలకుడు బాలరాజు తెలిపారు

జెఎన్టీయుకెకు రూసా నిధులు విడుదల

కాకినాడ,మేజర్న్యూస్ : రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) 2.0 క్రింద జెఎన్టియుకె విశ్వవిద్యాలయానికి 9 పరిశోధనా ప్రాజెక్ట్లకు నిధులు విడుదలైనట్లు ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు గురువారం తెలిపారు. జెఎన్టియుకె విశ్వవిద్యాలయంలో పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా రీసెర్చ్ ప్రాజెక్ట్లకు రూసా నిధులు మంజూరయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూసా ప్రాజెక్ట్ డైరెక్టరేట్కు జెఎన్టియుకె ద్వారా రూ.93లక్షల విలువైన 9పరిశోధనా ప్రాజెక్ట్లకు వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) నివేదించగా పరిశోధన, ఆవిష్కరణ & నాణ్యతా మెరుగుదలకు మొదటి విడతలో భాగంగా రూ.40,92,000/- నిధులు విడుదల కాగా ఇది మంజూరైన మొత్తంలో 44% నిధులుగా పేర్కొన్నారు. రీసెర్చ్&ఇన్నోవేషన్ ప్రాజెక్ట్లకు సంబంధించి జెఎన్టియుకె యూనివర్శిటీకి మంజూరైన ప్రాజెక్ట్లకు ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు, ప్రొ. వి.శ్రీనివాసులు, ప్రొ. బి.టి.కృష్ణ, ప్రొ. కె.పద్మప్రియ, ప్రొ. సి.హెచ్.శ్రీనివాసరావు, ప్రొ. జి.స్వామినాయుడు, డా.వి.ఎస్.వకుళ, డా.సి.హెచ్.నీలిమా దేవి, డా. వి.జయప్రసాద్లు 9 పరిశోధనా ప్రాజెక్ట్లకు ప్రధాన పరిశోధకులుగా వ్యవహరిస్తారని జెఎన్టియుకె రూసా కో-ఆర్డినేటర్ ప్రొ. ఎం.స్వరూపారాణి తెలిపారు. రూసా 2.0 గ్రాంట్ క్రింద రీసెర్చ్ & ఇన్నోవేషన్ యొక్క పరిశోధన ప్రాజెక్ట్లు 01.06.2024 నుండి 30.05.2026 వరకు రెండు సంవత్సరాల పాటు మంజూరు చేయబడ్డాయన్నారు.జెఎన్టియుకె యూనివర్శిటీకి రూసా 2.0 గ్రాంట్క్రిందనిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన రూసా కో-ఆర్డినేటర్&ఎంపవర్మెంట్ఆఫ్ ఉమెన్ అండ్గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణిని ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు,అధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

నేటితో సార్వత్రిక ఎన్నికలు 2024 ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : మార్చి 16 న కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ వరకు ఉన్న సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రవర్తన నియమావళిగురువారంసాయంత్రం5 గంటలతో ఎత్తివేస్తున్నట్లు కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 83 రోజులుగా సార్వత్రిక ఎన్నికల 2024 నేపథ్యంలో జిల్లా లో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఎత్తివేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం లేకుండా సహకరించిన అన్ని వర్గాలు రానున్న రోజుల్లో కూడా అదేవిధంగా సహకారం అందించాలని కోరారు.

ఐటిఐలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు లోని కలెక్టరేట్ ఆఫీస్ దగ్గరలో గల ప్రభుత్వ జిల్లా స్థాయి శిక్షణ (ప్రభుత్వ. ఐటిఐ /డిఎల్ టి సి సీ) ఏలూరు నందు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సంచాలకులు ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరం నకు సంస్థ నందు సీట్ల భర్తీకి కౌన్సిలింగ్నిర్వహించబడుతుందన్నారు.విద్యార్థలు https://iti.ap .gov.in website ద్వారా జూన్ 10 సాయంత్రం 5 గంటలలోగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కాలేజీ పని వేళలలో ఆఫీస్ నందు 8332836944 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చాన్నారు.2.యువతకు 'ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్" కోర్సుల్లో ఉచితశిక్షణ. జిల్లాలోని నిరుద్యోగ యువతకు 'ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్" కోర్సుల్లోఉచితశిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ డియల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు "ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన" క్రింద 'ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్" కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేదీ 10-06-2024 సాయంత్రం 5 గంటలలోగా ధరఖాస్తుచేసుకోవాలన్నారు.వివరాలకు 94934 82414 నెంబర్లను సంప్రతించాలని రవి తెలియజేసారు.

ఉంగుటూరు అసెంబ్లీ కాపు సంక్షేమ అధ్యక్షునిగా భీమాల శ్రీనివాసరావు

ఉంగుటూరు/ఏలూరు,మేజర్న్యూస్ : కాపుసంక్షేమ సేవాసంఘం ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా నిడమర్రు మండలానికి చెందిన భీమాల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, కాపుల ఐక్యతకు కృషిచేయాలన్నారు.ఈ నెలాఖరులోగా భీమడోలు, ఉంగుటూరు గణపవరం,నిడమర్రు మండల కమిటీల ఎంపిక పూర్తిచేయాలని సూచించారు.